క్లుప్తంగా

పోస్టుమన్ ఉద్యోగం చేస్తూనే.. పోస్టల్ అసిస్టెంట్‌గా ఎంపిక


నాగలత

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన దొంతగాని నాగలత పోస్టల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు. ఎస్ఎస్‌సీ నిర్వహించిన పరీక్షలో ఈమె రాష్ట్ర స్థాయిలో 38వ ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికై ంది. వివాహం అయి ఇద్దరు కుమారులు ఉన్న ఆమె పోస్టుమన్‌గా ఉద్యోగం చేస్తూనే కష్టపడి చదివి పోస్టల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఇద్దరు ఏఈఓల బదిలీ

మునగాల : మునగాల మండలం నుంచి ఇద్దరు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులను కౌన్సిలింగ్‌లో భాగంగా బదిలీ చేశారు. మునగాల క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న ఆతుకూరి ఉప్పయ్యను నడిగూడెం మండలం బృందావనపురం క్లస్టర్‌కు, ఆకుపాముల క్లస్టర్‌లో పనిచేస్తున్న షేక్ ముస్తఫాను హుజుర్‌నగర్ మండలం లింగగిరి క్లస్టర్‌కు బదిలీ చేశారు. వీరి స్థానంలో ఆకుపాముల క్లస్టర్‌కు మోతె మండలం మామిళ్లగూడెం క్లస్టర్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉషశ్రీ, మునగాల క్లస్టర్‌కు నాగారం మండలం నుంచి రమ్యతేజ బదిలీపై వచ్చారు. వీరు శనివారం విధుల్లో చేరారు.

రావిపహాడ్ క్లస్టర్ ఏఈఓ బదిలీ

మోతె : మండలంలోని రావిపహాడ్ క్లస్టర్ వ్యవసాయ విస్తరాణాధికారి (ఏఈఓ) జంపాల కార్తీక్ బదిలీ అయ్యారు. శనివారం ఆయన రావిపహాడ్ నుంచి రిలీవ్ అయ్యి గట్టుప్పల్ మండలానికి బదిలీపై వెళ్లారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు


రత్నవరంలో పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం : మండలంలోని రత్నవరంలో శనివారం సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌సీ విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు పోలంపల్లి చిన వీరయ్య, కాసాని శ్రీనివాస్, వెంకయ్య, డాక్టర్ వీఎల్ఎన్‌గౌడ్, కోటిలింగం, అశోక్‌గౌడ్, రామారావు, ప్రతాప్ పాల్గొన్నారు.

కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

నడిగూడెం : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల కోసం శనివారం నడిగూడెం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. సేకరించిన రూ.5380 నగదును సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డికి పంపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, నాయకులు బీరవల్లి సుధాకర్‌రెడ్డి, వల్లెపు శ్రీనివాస్, సంపతి పిచ్చయ్య, బెజవాడ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆబోతు మృతి


మృతి చెందిన ఆబోతు

మఠంపల్లి : విద్యుదాఘాతంతో ఆబోతు మృతి చెందిన ఘటన మఠంపల్లి మండలంలోని పాతదొనబండ తండాలో శనివారం చోటుచేసుకుంది. గ్రామ శివారులోని పొలాల్లో మేస్తున్న ఆబోతుకు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గల విద్యుత్ తీగ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో గ్రామస్తులు ఆబోతుకు పూజలు నిర్వహించి ఖననం చేశారు. కాగా, గ్రామంలో మరో ఆబోతు విడిచిపెట్టేందుకు విద్యుత్ అధికారులు సహకరించాలని మాజీ సర్పంచ్ భూక్యా హనుమానాయక్ కోరారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

హుజూర్‌నగర్ : పీఆర్‌టీయూ హుజూర్‌నగర్ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం పట్టణంలో ఆ సంఘం సీనియర్ నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎ.శ్రీను, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా ఎస్.వెంకటయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎస్.వీరమ్మ, మహిళ కార్యదర్శిగా షర్మిలకుమారిలను ఎన్నుకున్నారు.

పాస్టర్‌పై దాడి హేయమైన చర్య

హుజూర్‌నగర్ : పాస్టర్‌పై దాడి హేయమైన చర్య అని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో న్యూ లైఫ్ సిలోయం చర్చిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గాజులరామారంలో పాస్టర్ దైవప్రసాద్‌పై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేయాలని, క్రైస్తవులకు భద్రత కల్పించాలని కోరారు. సంఘం నాయకులు డేవిడ్ రాజు, శామ్యూల్, కిరణ్, కరుణాకర్, సుధాకర్, కృపానందం, దేవదానం, లింగ తదితరులు పాల్గొన్నారు.

సాగు పనుల్లో రైతన్నలు నిమగ్నం

చిలుకూరు : సాగర్ నీరు విడుదల చేయడంతో సాగర్ ఆయకట్టు అయిన చిలుకూరు మండలంలో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. కూలీల కొరతను అధిగమించడానికి కొందరు రైతులు నూతన వ్యవసాయ పద్ధతులైన వెదజల్లుట, డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. మిగతా రైతులు పాత పద్ధతిలో కూలీలతో నాట్లు వేయిస్తున్నారు. కాగా, మండల వ్యాప్తంగా గల 23 వేలు ఎకరాలు ఉండగా చిలుకూరు, బేతవోలు, నారాయణపురం రెవెన్యూ పరిధిలో ఇప్పటికే 8 వేల వేల ఎకరాల్లో వెదజల్లుట, డ్రమ్‌సీడర్ పద్ధతిలో సాగు చేపట్టారు. అయితే నాటు పద్ధతి కంటే డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతుల్లో ఎకరానికి రూ. 5 వేల ఖర్చు తగ్గుతుండడంతో వ్యవసాయాధికారులు సైతం ఆధునిక పద్ధతుల్లో సాగుపై తగు సూచనలు చేస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నారు.


నారాయణపురంలో వరి విత్తనాలు వెదజల్లుతున్న రైతులు


చిలుకూరులో నారు తీస్తున్న కూలీలు


చిలుకూరులో దుక్కి దున్నుతున్న రైతు

మృతుల కుటుంబాలకు మంత్రి ఉత్తమ్ పరామర్శ

హుజూర్‌నగర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అల్లం ప్రభాకర్ రెడ్డి సతీమణి ఉమారాణి దశదిన సంతాప కార్యక్రమాన్ని శనివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ఉమారాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు యరగాని నాగన్న, ఈడ్పుగంటి సుబ్బారావు, తన్నీరు మల్లికార్జున్, డీవీ, గెల్లి రవి, కోతి సంపత్ రెడ్డి, కస్తాల శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : ఉమారాణి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి తల్లి బజ్జూరి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. శనివారం వెంకట్‌రెడ్డి కుటుంబాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బేతవోలు గ్రామంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధం ఉందని, బేతవోలు సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి


నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న పీఓడబ్ల్యూ నాయకురాళ్లు


నడిగూడెంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో విధుల్లో ఉన్న వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం నేరేడుచర్లలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షురాలు చందనబోయిన లక్ష్మి మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను నియంత్రించాల్సిన ముఖ్యమంత్రే స్వయంగా ఉద్యమంలో పాల్గొనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్‌లకే రక్షణ లేకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సంఘం అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేమనూరి పావని, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మా, మండల అధ్యక్షురాలు మరియమ్మ, నాయకురాళ్లు సందె సత్తెమ్మ, మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

కోల్‌కతా ఘటనపై కొవ్వొత్తులతో నిరసన


నడిగూడెం : కోల్‌కతాలో డాక్టర్ మోమితను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్‌కతా ఘటనపై శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దున్నా శ్రీనివాస్, నాయకులు నాగార్జున, సతీష్, శ్రీకాంత్, వినయ్, శ్యామ్, అశోక్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

- రేపు విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, అన్నదానం

నేరేడుచర్ల : పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మాలధారణ భక్తులు, దాతలు, ప్రముఖులు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మామిడి తోరణాలను కట్టి ప్రతిష్ఠాపనోత్సవానికి అంకురార్పణ చేశారు. వేద పండుతులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, జొన్నభట్ల కిశోర్ శర్మ బృందం ముందుగా గణపతి పూజ, మండప హోమాలు, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కాగా, సోమవారం విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠ మహోత్సవం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. అదేరోజు 10 వేల మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, స్థల దాత కొణతం కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, సోమప్ప ఆలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు యారవ సురేష్, దుర్గారావు, చిన్నపల్లి శ్రీను, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, పానుగోటి శ్రీనివాస్‌రావు, పూర్ణచంద్రారెడ్డి, ఐల శ్రీను, ధనుంజయనాయుడు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, శివాలయ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు, యామిని వీరయ్య, గణేష్‌రెడ్డి, కృష్ణమూర్తి, విశ్వనాథం, సత్యనారాయణ, చిట్యాల శ్రీను, కొణతం సీతారాంరెడ్డి, కొణతం నారాయణరెడ్డి, మల్లేశం, వెంకటరమణారావు, రాంరెడ్డి ఉన్నారు.


ఆలయంలో మామిడి తోరణాలు కడుతున్న భక్తులు


పూజల్లో పాల్గొన్న భక్తులు

పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు


నడిగూడెం : తోటి విద్యార్థులకు రాఖీలు కడుతున్న చిన్నారులు


నేరేడుచర్ల : అంజలి స్కూల్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో శనివారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలోని అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి, ఉపాధ్యాయులు బి.నాగప్రసాద్, కె.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, వీణ, కవిత, సైదాబీ, మాధవి, స్వప్న, సుజాత, కళ్యాణి, సత్య, సంతుశ్రీ, నర్మద ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాయిబాబా గుడి ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మారుతున్నందున సాయిబాబా గుడి, ఎన్ఎస్‌పీ క్యాంప్ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

డాక్టర్ల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి


హుజూర్‌నగర్ : ఏరియా హాస్పిటల్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది


కోదాడరూరల్ : డీఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న ఐఎంఏ సభ్యులు

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం డాక్టర్ల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలని ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా ఐఎంఏ (భారత వైద్య మండలి) పిలుపు మేరకు శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాల వద్ద వైద్యులు, సిబ్బంది ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటల పాటు ఆసుపత్రులలో ఓపీ సేవలు నిలిపివేసినట్లు తెలిపారు. అత్యవసర కేసులను మాత్రమే చూస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా డాక్టర్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు వనజ, వెంకటాద్రి, అమత్, సింధు, నర్సింహ, నర్సింగ్, పారా మెడికల్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ హాస్పిటల్‌లో వైద్యుల నిరసన..

కోల్‌కతాలోని ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ పట్టణంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద వైద్యులు, సిబ్బంది ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రరావు, డాక్టర్ శివ శంకర్, సిబ్బంది కరుణ, అసిఫ్, స్రవంతి, శ్యాంకుమార్, శాంతకుమారి, సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ సభ్యుల నిరసన..

కోల్‌కతా ఘటన నిరసిస్తూ హుజూర్‌నగర్ పట్టణంలో ఐఎంఏ సభ్యులు శనివారం నిరసన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వైద్యులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివప్రసాద్, మనోహర్, శ్రీపతి, ప్రవీణ్‌కుమార్, వనజ, రవికుమార్, శిరీష, కిరణ్‌కుమార్, కార్తీక్, విష్ణువర్ధన్, రాకేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి

కోదాడరూరల్ : డాక్టర్లపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోదాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై దారుణ ఘటనకు నిరసనగా శనివారం కోదాడ పట్టణంలో వైద్యసేవలు నిలిపివేశారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి డీఎస్పీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కల్‌కతాలో మహిళా డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి కఠిన శిక్షపడేలా చూడాలన్నారు. ప్రభుత్వాలు డాక్టర్లకు రక్షణ కల్పించాలన్నారు. తదనంతరం కోదాడకు వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మద్దినేని లక్ష్మీప్రసాద్, డాక్టర్ అశోక్‌కుమార్, జాస్తి సుబ్బారావు, బీఎస్ ప్రసాద్, కొత్తమాసు జనార్దన్, దశరథనాయక్, శ్రీనివాసరెడ్డి, ఎల్.భాస్కర్‌రావు, చంద్రమోహన్, ప్రమీల, సిద్ధార్థ, రోహిత్, రాజేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఈఎస్ఐ హాస్పిటల్‌లో వైద్యుల నిరసన..

కోల్‌కతాలోని ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో మహిళా డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ పట్టణంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద వైద్యులు, సిబ్బంది ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రరావు, డాక్టర్ శివ శంకర్, సిబ్బంది కరుణ, అసిఫ్, స్రవంతి, శ్యాంకుమార్, శాంతకుమారి, సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతా ఘటనను ఖండిస్తూ నిరసన

మోతె : కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన ఘటనను ఖండిస్తూ శనివారం మోతె మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వై.నాగరాజు మాట్లాడుతూ సమాజంలో ప్రజల ఆరోగ్యాలను కాపాడే వైద్యులపై దాడులు, హత్యాచారాలు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

జానకీనగర్‌లో కొనసాగుతున్న వైద్యసేవలు


జానకీనగర్‌లో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు : మండలంలోని జానకీనగర్‌లో డెంగీ, విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం శనివారం కొనసాగింది. వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ గిరిబాబు పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి నుంచి రక్త నమూనాలు సేకరించి టెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికీ దోమల మందు పిచికారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతిఒక్కరూ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరులో ఫీవర్ సర్వే

చిలుకూరు : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టారు. ఈ సర్వేను ఎంపీడీఓ గిరిబాబు పర్యవేక్షించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి వీధిలో సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్య, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు


డీఎస్పీ శ్రీధర్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

కోదాడరూరల్ : విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన ప్రతి ఉద్యోగికి తగిన గుర్తింపు లభిస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డిని శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించి మాట్లాడారు. డీఎస్పీ విధి నిర్వహణతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇండియన్ పోలీస్ మెడల్‌తో పాటు ఐక్యరాజ్యసమితి తరఫున శిక్షణలో పాల్గొనడం, జాతీయ, రాష్ట్ర స్థాయిలో పలుమార్లు ఉత్తమ పోలీస్ అవార్డులు అందుకోవడం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, గడ్డం నసరయ్య, లక్ష్మీకాంతరెడ్డి, పొట్టా జగన్‌మోహన్‌రావు, పోటు రంగారావు, భిక్షం తదితరులు ఉన్నారు.

పాడి గేదెల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

కోదాడరూరల్ : మహిళలు పశుపోషణపై అవగాహన పెంచుకొని పాడిగేదెలను పెంచడం వలన ఆర్థికంగా ఎదగొచ్చని కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య అన్నారు. శనివారం కోదాడ మండలంలోని చిమిర్యాల రైతు వేదికలో నిర్వహించిన మహిళా శక్తి పథకం కింద పాడిగేదెలు మంజూరైన కోదాడ, అనంతగిరి మండలాల లబ్ధిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడిగేదెలు ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేయాల్సి ఉన్నందున వాటి ఎంపిక, రవాణాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు. అదేవిధంగా గేదెలను తీసుకొచ్చిన తర్వాత మేపే విధానం, పశుగ్రాసం సాగులో మెళకువలతో పాటు మేత ఖర్చు ఎలా తగ్గించుకోవాలో వివరించారు. ఆడ దూడలకు వ్యాధులు రాకుండా కాపాడుకుంటే భవిష్యత్‌లో పాడి మందను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. డీపీఎం గోవింద్ మాట్లాడుతూ.. లబ్ధిదారులు పశుపోషణపై అవగాహన కలిగి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని అన్నారు. తీసుకున్న రుణాలను 48 నెలల్లో తిరిగి చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, ఏపీఎంలు వీరబాబు, లక్ష్మి, స్త్రీనిధి మేనేజర్ నాగమణి, లబ్ధిదారులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పెంటయ్య

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ యాకుబ్‌పాషా అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో ఫీవర్ సర్వేను ఆయన పరిశీలించారు. జ్వరపీడితుల ఇళ్ల వద్ద పిచ్చి మొక్కల నివారణకు గ్లైఫోసెట్ మందు పిచికారీ చేయించారు. టిమోఫాస్, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం


బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మోతె : బదిలీపై వెళ్లిన మోతె మండలంలోని రావికుంటతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకన్న, రవీందర్, నరేందర్, రాందాస్‌తండా ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్‌లను రావికుంటలో పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయులు సింహాద్రి, సైదులు, రమేష్, వెంకటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి నగేష్, మల్సూర్, రవి, గణేష్, కౌశల్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తకు పరామర్శ

గరిడేపల్లి : మండలంలోని గానుగండ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీజేపీ కార్యకర్త బోడపట్ల వెంకటేశ్వర్లును శనివారం బీజేపీ రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట బీజేపీ నాయకులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, కొణతం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలలకు కుర్చీల బహూకరణ

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మూడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం రూ.పదివేల విలువ గల 20 కుర్చీలు బహూకరించినట్లు ఆర్యవైశ్య సంఘం నాయకుడు ఓరుగంటి రవి తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాలిశెట్టి కాంతారావు, సభ్యులు చల్లా శేఖర్, చల్లా వెంకన్న, చల్లా శ్రీనివాసరావు, చల్లా సోమేశ్వరరావు, ప్రతాపనేని సతీష్, ఓరుగంటి రవి పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వితరణ

చిలుకూరు : మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయుడు చందా శ్రీనివాస్ సహకారంతో హైదరాబాద్ లోని వరాకిల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులు పంపిన రూ.30 వేలు విలువ ప్యాడ్లు, బ్యాగులు, నోట్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు శనివారం శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ ఫౌండేషన్ కన్వీనర్ చందా సుధాకర్ రెడ్డి వాలీబాల్ కిట్టు అందజేశారు. అదేవిధంగా క్రీడాకారులకు పాఠశాల పీడీ బ్రహ్మారెడ్డి రూ.5 వేల విలువ గల క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్‌జీ శివకుమారి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మునగాలలో ముత్యాలమ్మ జాతర

మునగాల : శ్రావణమాసం సందర్భంగా మునగాల మండల కేంద్రంలో ఆదివారం ముత్యాలమ్మ జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహకులు ఉప్పుల జానకిరెడ్డి శనివారం తెలిపారు. ఇందులో భాగంగా అమ్మవారికి బోనాల సమర్పణ, అమ్మవారికి కోళ్లు, యాటలు బలిచ్చి మొక్కులు తీర్చుకోనున్నట్లు పేర్కొన్నారు. జాతర సందర్భంగా అల్లర్లు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

గ్రామ పంచాయతీకి మొక్కలు అందజేత

మోతె : మండలంలోని రావిపహాడ్ గ్రామ పంచాయతీకి ఐటీసీ ఎంఎస్‌కే వారి సహాయంతో గ్రీన్ క్రాస్ సంస్థ 9 రకాల మొక్కలను శనివారం అందజేసింది. మొక్కలను ప్రభుత్వ పాఠశాల, వైకుంఠ ధామం ఆవరణలో నాటినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ ఇస్రం ఉపేందర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.